


మానేరు జనత ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


3.3.2026 మంగళవారం Tuesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 313 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar








# హోలీ ఆనందాల హోలీ

## హోలీ రంగుల్లో మాయమవుతున్న జాజిరి స్వరం

## డీజే శబ్దాల మధ్య పల్లె సంస్కృతికి మౌన హెచ్చరిక

వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ పండుగ దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. శీతాకాలానికి వీడ్కోలు పలుకుతూ ప్రకృతి పునర్జన్మను ఆహ్వానించే ఈ ఉత్సవం, పౌరాణికంగా భక్త ప్రహ్లాదుని కథతో అనుబంధమై ఉంది. హిరణ్యకశిపుని అహంకారం, హోలిక దహనం, భక్తి విజయం-ఈ మూడు కలిసి చెడుపై మంచి గెలిచిన సంకేతంగా హోలీని నిలబెట్టాయి. అందుకే హోలీ ముందు రోజు "హోలికా దహనం" నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.



**యాంసాని శివ కుమార్** ఎడిటర్/జనతా న్యూస్

## పరుగుల ప్రపంచంలో సంస్కృతి పునరుద్ధరణ అవసరం

నేటి పరుగుల ప్రపంచంలో మనం సొంత గ్రామాలను దాటి, దేశ సరిహద్దులను సైతం దాటుతున్నాం. ప్రపంచ పౌరులమవుతున్నాం. కానీ ఈ ప్రయాణంలో మన సంస్కృతి, సాంప్రదాయాలకు మాత్రం క్రమంగా దూరమవుతున్నాం అన్న బాధ చాలామందిలో ఉంది.



రమేష్ శర్మ. వాసాలమర్రి.
తీగలగుట్ట పల్లె.
కరీంనగర్.
7337079880

# యుద్ధం ఉద్ధృతం!

- యుద్ధం కొనసాగొచ్చన్న ట్రంప్
- " ఇక విశ్వరూపం చూపిస్తామని హెచ్చరిక
- 2వేల లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి
- ఏమాత్రం తగ్గని ఇరాన్.. క్షిపణులు, బాంబులు,
- డ్రోన్స్ ఎటాక్" ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై క్షిపణులు
- నెతన్యాహూ కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు వెల్లడి



4

## నెతన్యాహుపై ఇరాన్ గురి!

### ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి?

- టెల్ అవీవ్, హైఫాలో మిలటరీ బేస్లపై దాడులు చేశామని ప్రకటన
- ఖండించిన ఇజ్రాయిల్ పీఎంఓ, ఎయిర్ ఫోర్స్
- తొలిసారి ఖైబర్ మిస్సైల్ ప్రయోగించామన్న ఐఆర్ సీ.





# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్

**జనతా న్యూస్, వికారాబాద్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో

మిగతా 2 లో

# మైనింగ్‌లో అక్రమాలు

- సూర్యాపేట జిల్లా ఇ-వేలంలో భారీగా అక్రమాలు
- వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి
- సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ



3

# హిందువులంతా ఐక్యంగా పోరాడాలి

- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పేదలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు.



3

# మైనింగ్‌లో అక్రమాలు

**సూర్యాపేట జిల్లా ఇ-వేలంలో భారీగా అక్రమాలు**

**వెంటనే మైనింగ్ ప్రక్రియ ఆపాలి**

**సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ**




**హైదరాబాద్,మార్చి2 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సూర్యాపేట జిల్లాలో మైనింగ్ ఈ-వేలంలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని స్వతంత్ర విచారణ చేసి టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 1,100 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్‌పై స్పష్టత లేకుండానే వేలం నిర్వహించారని ఆరోపించారు. కీలక సాంకేతిక వివరాల్లో లోపం, లాటిట్యూడ్, లాంగిట్యూడ్, డీజీపీఎస్ సర్వే వివరాలు వెల్లడించలేదని విమర్శించారు. జియోలాజికల్ నివేదికలు సైతం లేవని ఆరోపించారు. మినరల్ ఆక్షన్ రూల్స్-2015 ఉల్లంఘన జరిగిందని హైకోర్టు సూచనలు పట్టించుకోలేదన్నారు. పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్ల ప్రకటన,కంపెనీల ఎంపికపై అనుమానాలున్నాయని పేర్కొన్నారు. మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కేసులు ఎదుర్కొంటున్న డెక్కన్ సిమెంట్స్, ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్‌కు బ్లాక్‌ల కేటాయింపుపై సందేహాలున్నాయని తెలిపారు.టెండర్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అన్ని అనుమతుల తర్వాతే పారదర్శకంగా కొత్త వేలం నిర్వహించాలని సూచించారు. గనుల శాఖ చేపట్టిన ఈ వేలం పక్రియ పారదర్శకతకు విరుద్ధంగా సాగిందని ఆయన విమర్శించారు. టెండర్ నోటీసు జారీకి ముందే మినరల్ బ్లాక్‌లను ఖచ్చితంగా గుర్తించి పూర్తి వివరాలు వెల్లడించడం తప్పనిసరి అయినప్పటికీ, ఈ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. ఈ అక్రమ టెండర్లపై మరింత ఆందోళన కలిగించే అంశాలను కూడా ఆయన లేఖలో ప్రస్తావించారు. న్యాయపరమైన విచారణలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వేలాన్ని ముందుకు తీసుకెళ్లడం, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన సూచనలను పట్టించుకోకపోవడం, చట్టపరమైన , పర్యావరణ అనుమతులు పూర్తికాకముందే ప్రిఫర్డ్ బిడ్డర్లను ప్రకటించడం వంటి అంశాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. మైన్స్ అండ్ జియోలజీ శాఖ లీగల్ ఆఫీసర్ ఈ బ్లాక్‌ల సమాచారాన్ని గోప్యంగా పేర్కొంటూ ఫిర్యాదుదారునికి ఇవ్వడానికి నిరాకరించడం పారదర్శకతపై అనుమానాలు పెంచుతోందని అన్నారు.ప్రస్తుత వేలం పక్రియకు సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే నిలిపివేయాలని, టెండర్ పక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర , పారదర్శక విచారణను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, అవసరమైన శాస్త్రీయ సర్వేలు, జియోలాజికల్ డేటా వెల్లడి, అటవీ అనుమతులు పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధంగా కొత్త టెండర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ లేఖ ప్రతులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా పంపారు.

# అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

**ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్,మార్చి2 :** మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధన లకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది అని చెప్పారు.కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు అని వ్యాఖ్యానించారు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు

## వేయికోట్లు వసూలుకు వచ్చారా

**రాహుల్ రాకపై కెటిఆర్ ఎద్దేవా**

లోకసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆసక్తికర పోస్టు చేశారు. గాంధీ కుటుంబానికి రూ.1000 కోట్లు ఇస్తానని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్ పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది. ఎక్స్‌లో కేటీఆర్ ఏమన్నారంటే.. 'హలో రాహుల్‌గాంధీ.. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఏటీఎం అయిన తెలంగాణకు స్వాగతం' అంటూ వెల్‌కమ్ చెప్పారు. 'మీరిప్పుడు సీఎం దగ్గర రూ.1000 కోట్లు వసూలు చేసుకోవడానికి వచ్చారా..?' అని వ్యంగ్యంగా ప్రశ్నించారు. 'పనిలోపనిగా మీరు 100 రోజుల్లో అమలుచేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 ఇతర వాగ్దానాల పురోగతిని సమీక్షించడంపై కూడా కొంచెం శ్రద్ధ పెట్టండి' అని సూచించారు.

# హిందువులంతా ఐక్యంగా పోరాడాలి

**హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు**

**ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు**

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**కామారెడ్డి,మార్చి2 :** హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తె అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు,

ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

**క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత**

**హైదరాబాద్,మార్చి2 :** ఇరాన్-ఇజ్రాయెల్ మద్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# తెలంగాణలో బుల్డోజర్ పాలన

**పేదల ఇళ్లు కూలుస్తున్న విషయం రాహుల్‌కు తెలియదా**

**రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**

**హైదరాబాద్,మార్చి2 :** యూపీలో మాదిరిగానే తెలంగాణాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పేద ప్రజల ఇళ్లను నేలమట్టం చేస్తున్న విషయం రాహుల్ గాంధీకి తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఖమ్మం వెళ్లి రోడ్డున పడ్డ ప్రజల దీనస్థితిని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం పార్లమెంట్‌లో రాహుల్ కొట్లాడాలని కోరారు. పేద ప్రజల ఇళ్లు కూల్చిన చోటే కట్టించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని అన్నారు.

# క్యాతన్‌పల్లి కేసులో బాల్క సుమన్‌కు బెయిల్

**మంచిర్యాల,మార్చి2 :** క్యాతన్‌పల్లి కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు బెయిల్ మంజూరయ్యింది. కోర్టు రూ. 25వేల పూచీకత్తుతో, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సోమవారం ఉదయం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను వాయిదా వేసిన కోర్టు సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. అధికార కాంగ్రెస్ పార్టీ బాల్కసుమన్‌కు బెయిల్ రాకుండా అడుగడుగునా అడ్డుపడింది. బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పోలీసులతో జిల్లా కోర్టులో అప్పీల్ చేయించింది. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన జిల్లా కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఇక బెయిల్ పిటిషన్‌పై లంచ్ తర్వాత తీర్పును వెల్లడించింది. గత 15 రోజులుగా ఆదిలాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యేను బీఆర్ఎస్ అగ్ర నాయకులు పరామర్శించి ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందింది. అయితే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ అడ్డుకుని చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌తో పాటు మరో 20 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలులో బంధించింది.

# మూసీపై బిఆర్ఎస్, బిజెపిల గోల

**గుజరాత్ వెళ్లి వివరాలు తెలుసుకోవాలి.. మండిపడ్డ మంత్రి వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్,మార్చి2 :** హైదరాబాద్ నగరంలో మూసీ ప్రక్షాళన చేసి గోదావరి నీటిని తెచ్చి కలపాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే భాజపా, భారాసలు అడ్డుపడుతున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. మూసీ ప్రక్షాళనతో నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సబర్మతి నది ప్రక్షాళనకు, మూసీ ప్రక్షాళనతో సంబంధం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అంటున్నారని, ఆయన మాటలన్నీ అవాస్తవాలని తమ పరిశీలనలో తేలిందన్నారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి నదిని 22 కిలోమీటర్ల దూరం ప్రక్షాళన చేయడానికి గుజరాత్ ప్రభుత్వం పది వేలమందిని తరలించినట్లు అక్కడి అధికారులే స్వయంగా చెప్పారని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలతో కలసి ఆయన సబర్మతి రివర్ ఫ్రంట్‌ను సందర్శించారు. అలగే విజయ డెయిరీ ఛైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మదర్ డెయిరీ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డిలతో కలిసి ఆనంద్ అమూల్ పాల కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబర్మతి నీటిని ప్రక్షాళన చేసి పంటలకు అందిస్తున్నారని తెలిపారు. సబర్మతికి నీళ్లు నర్మదా నది నుంచి వస్తుంటే మూసీకి గోదావరి నుంచి తేవాలనేది రాష్ట్రప్రభుత్వ సంకల్పమని వివరించారు. సబర్మతి ప్రక్షాళనకు 2004 నుంచి 2014 వరకు 10 వేల మందిని తరలించినట్లు గుజరాత్ అధికారులు చెప్పారని, కానీ ఎవరినీ తరలించలేదని రామచందర్‌రావు అబద్దాలాడుతున్నారని శ్రీహరి మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన చేపట్టకుండా.. మురికికూపంలోనే బతుకుదామా అని ప్రశ్నించారు. రేవంత్‌మూసీ ప్రక్షాళన చేస్తే ఎప్పటికీ సీఎంగా ఉండిపోతారని భయపడి భాజపా, భారాస నేతలు వ్యతిరేకిస్తున్నారని చామల చెప్పారు. హరీశ్, రామచందర్‌రావు సబర్మతి ప్రక్షాళన జరిగిన తీరుచూసి మాట్లాడాలన్నారు. అలాగే గుజరాత్ తరహాలో తెలంగాణలో పాడి రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రైతులకు ఆదాయం, మహిళలకు ఆర్థిక సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని శ్రీహరి తెలిపారు. మంత్రి తదితరులు ఆదివారం గుజరాత్‌లోని అమూల్ పాల ఉత్పత్తి ప్లాంటును సందర్శించారు.

# అంబర్‌పేటలో వ్యాపారి కుటుంబం ఆత్మహత్య

**కేసును ఛేదించిన పోలీసులు.. అప్పల వారి వేధింపులే కారణమని వెల్లడి**

**హైదరాబాద్,మార్చి2 :** అంబర్‌పేట్‌లో కుటుంబం ఆత్మహత్య కేసును పోలీసులు ఛేదించారు. గత నెల 24న రామ్‌రాజ్‌తో పాటు అతడి భార్య మాధవి, కుమారుడు శశాంక్ రాజ్ బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి మీడియాకు తెలియజేశారు. అధిక వడ్డీతో హ్యాండ్‌లోన్ తీసుకుని తిరిగి ఇచ్చే వ్యవహారంలో వేధింపులకు గురి చేసిన కారణంగానే కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. 'మృతుడు రామ్‌రాజ్.. మల్లాపూర్, చక్రిపురం ప్రాంతంలో 'కింగ్స్ బిర్యానీ' హోటల్‌ను నిర్వహిస్తున్నారు. హోటల్ నిర్వహణ కోసం పలువురి నుంచి సుమారు 57 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించే విషయంలో అధిక వడ్డీ తీసుకుని, బ్లాక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఒరిజినల్ భూమి డాక్యుమెంట్లు తీసుకుని తీవ్ర వేధింపులకు గురిచేశారు నిందితులు. ఆత్మహత్య చేసుకునే రోజు కూడా వేధింపులు కొనసాగించడంతో మనస్తాపంతో రామ్‌రాజ్ తన భార్య, కుమారుడితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడి కుమార్తె అమూల్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అంబర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు' అని సికింద్రాబాద్ జోన్ డీసీపీ వెల్లడించారు. మృతుడు రాసిన సూసైడ్ నోట్‌లో నలుగురు నిందితుల పేర్లు ప్రస్తావించడంతో పోలీసులు వారిని గుర్తించి అరెస్టు చేశారన్నారు సికింద్రాబాద్ జోన్ డీసీపీ. నిందితులు మహమ్మద్ వాసి, రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ నవాజ్, సయ్యద్ మాజీద్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. హ్యాండ్‌లోన్‌ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి సూచించారు.

# కువైట్‌లో కూలిన అమెరికన్ ఫైటర్ జెట్

## తామే కూల్చామని ఇరాన్ ప్రకటన

**కువైట్,మార్చి1 :** అమెరికా సైనిక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ తెలిపింది. అమెరికా ఎఫ్-15 యుద్ధ విమానం కువైట్ గగనతలంలో కూలిపోయింది. విమానం కూలిపోయే ముందు పైలట్ విమానంలో నుండి బయటకు వెళ్లాడని అంతర్జాతీయ మీడియా నివేదిస్తోంది. పైలట్ స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. విమాన ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు విడుదలయ్యాయి. విమానం మంటల్లో చిక్కుకుని పడిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఇరాన్ ఒకేసారి ఇజ్రాయిల్, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణులను ప్రయోగించడం ద్వారా తన దాడులను కొనసాగిస్తోంది. కువైట్ ఇంటిగ్రేటెడ్ పెట్రోలియం ఇండస్ట్రీస్ కంపెనీ సోమవారం విమానం శిథిలాలు మినా అల్ అహ్మది శుద్ధి కర్మాగారంలోకి పడ్డాయని ధృవీకరించింది. ఇద్దరు కార్మికులు గాయపడ్డారని కిపిక్ తెలిపింది. ఈ ప్రాంతంలో మోహరించిన ఎంఐఎం-104 పేట్రియాట్ క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా విమానం ప్రమాదవశాత్తూ కూలిపోయిందని అనుమానిస్తున్నారు. పేట్రియాట్ అనేది బాలిస్టిక్ క్షిపణులు, శత్రు విమానాలను కూల్చివేసేందుకు సాధారణంగా ఉపయోగించే అధునాతన వ్యవస్థ. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా వైమానిక స్థావరాలున్న గల్ఫ్ దేశాలపై కూడా క్షిపణి దాడులకు దిగింది. యూఏఈ, కువైట్, బహ్రెయిన్, ఖతార్ తదితర దేశాల్లోని అమెరికా బేస్‌లపై దాడులు చేసింది. కాగా, సోమవారం శత్రు దేశానికి చెందిన ఓ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్టు ఇరాన్ ప్రకటించింది. కువైట్ గగనతలంలో ఎగురుతున్న ఒక ఎఫ్-15 ఫైటర్ జెట్‌ను తమ క్షిపణి వ్యవస్థతో కూల్చివేసినట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇరాన్ విడుదల చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియో ప్రకారం.. ఓ యుద్ధ విమానం మంటల్లో చిక్కుకుని నెమ్మదిగా కిందకు పడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ విమానం అమెరికాదా లేక ఇజ్రాయెల్‌దా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పైలట్లు ఇద్దరు పారాచూట్ల సాయంతో క్షేమంగా బయటపడినట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, ఈ యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తున్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఇరాన్, అమెరికా మద్దతు కలిగిన ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతిదాడులు మూడో రోజుకు చేరుకున్నాయి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ప్రారంభించింది

# లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి

**బీరూట్,మార్చి1 :** లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ దాడి చేసింది. లెబనాన్‌లోని దాదాపు 50 గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఆ తర్వాత ఇరాన్ గల్ఫ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతీకారం తీర్చుకుంది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాన్ క్షిపణి మరియు డ్రోన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు అలీ ఖమేనీ హత్య, పునరావృత ఇజ్రాయిల్ దురాక్రమణలకు ప్రతీకారంగా లెబనాన్ మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సరిహద్దు దాటి క్షిపణులు ప్రయోగించింది. ఈ మేరకు హెజ్బుల్లా ఒక ప్రకటనను విడుదల చేసింది. ఒక సంవత్సరానికి పైగా కాలం తర్వాత హెజ్బుల్లా ఇజ్రాయిల్‌పై దాడి చేసినట్లు ప్రకటించుకోవడం ఇదే తొలిసారి. ఈ దాడిలో ఒక ప్రక్షేపకాన్ని అడ్డుకున్నామని, మరికొన్ని బహిరంగ ప్రదేశాల్లో పడ్డాయని ఇజ్రాయిల్ రక్షణ దళాలు తెలిపాయి. ఈ ఘటనల్లో ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. 2024లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీని ద్వారా ఇజ్రాయిల్ మరియు హెజ్బుల్లా మధ్య ఏడాదికిపైగా కొనసాగిన ఘర్షణలకు ముగింపు పలికింది. ఆ సమయంలో ఇజ్రాయిల్ దాడులు హెజ్బుల్లాను గణనీయంగా బలహీనపరిచినట్లు విశ్లేషకులు భావించారు. అయితే, అప్పటి నుంచి ఒప్పంద ఉల్లంఘనలపై ఇరుపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, బీరూట్ దక్షిణ శివార్లలో వేలాది హెజ్బుల్లా మద్దతుదారులు ఇరాన్ సుప్రీం నాయకుడికి నివాళులర్పించారు.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధం ప్రభావం

## తీవ్రంగా నష్టపోయిన సూచీలు

**ముంబయి,మార్చి1 :** ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, చమురు రేట్ల పెరుగుదలతో సూచీలు దారుణంగా పడిపోయాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 300 పాయింట్ల మేర పడిపోయింది. సోమవారం ఉదయం 9.25 గంటల సమయంలో సెన్సెక్స్ 1,048.48 పాయింట్లు దిగజారింది. దీంతో 80,238.71 వద్ద, నిఫ్టీ 307.35 పాయింట్లు పతనమై 24,871.30 వద్ద కొనసాగుతున్నాయి. రూపాయి విలువ క్షీణించింది. నేటి సెషన్‌లో 24 పైసలు తగ్గింది. దీంతో 91.32గా ట్రేడ్ అవుతోంది. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 2,700 పాయింట్లు, నిఫ్టీ 530 పాయింట్లు కుంగడంతో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళన చెందారు. ప్రస్తుతం మార్కెట్లు కొద్దిగా కోలుకున్నప్పటికీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇరాన్-అమెరికా యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు రేట్లు భగ్గుమన్నాయి. ముడి చమురు ధర 80 డాలర్లపైగా ట్రేడ్ అవుతోంది. దీని ప్రభావంతో దేశీయంగా చమురు రంగ షేర్లు బాగా పడిపోయాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 5 శాతం మేర కుంగింది. మారుతి సుజుకీ, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. క్రితం సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.7536 కోట్ల విలువైన ఈక్విటీలను అమ్మారు. ఇది కూడా మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది.

# ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి

## ఇరాన్ అధికారిక మీడియా వెల్లడి

**టెహ్రాన్,మార్చి2 :** పశ్చిమాసియాలో మూడోరోజూ కూడా ఉద్రిక్తతలు కొనసాగుతున్నారు. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. క్షిపణి స్థావరాలను టార్గెట్ చేసుకుంటూ, యుద్ధనౌకలను ధ్వంసం చేస్తోంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. కాగా, గత శనివారంనాడు యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇంతవరకూ తమదేశంలో ఇరాన్ సుప్రీం లీడర్, ఇతర సీనియర్ అధికారులతో సహా 550 మందికి పైగా మరణించినట్టు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేన్ మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆదేశ మిలటరీ కమాండర్లు ప్రకటించారు. యూఏఈ సహా గల్ఫ్ దేశాలపై దాడులు తీవ్రతరం చేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. తాజా పరిస్థితి యావత్ మధ్యప్రాచ్యాన్ని యుద్ధం వైపు నడిపే అవకాశాలున్నాయనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దుబాయ్ ఎయిర్ పోర్ట్, బుర్జ్ ఖలీఫా, బహ్మన్, కువైట్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేస్తోంది. మరోవైపు, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రధాన కార్యాలయానికి ధ్వంసం చేసినట్టు అమెరికా మిలటరీ ప్రకటించింది. కాగా, యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాకింగ్ ప్రకటన చేశారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో భాగంగా 'ఒకే షాట్'లో 48 మంది ఇరానియన్ టాప్ లీడర్లను మట్టుపెట్టామని తెలిపారు.

# యుద్ధం ఉధృతం!



**యుద్ధం కొనసాగొచ్చన్న ట్రంప్**

**" ఇక విశ్వరూపం చూపిస్తామని హెచ్చరిక**

**2వేల లక్ష్యాలను ఛేదించినట్లు వెల్లడి**

**ఏమాత్రం తగ్గని ఇరాన్..**

**క్షిపణులు, బాంబులు,**

**డ్రోన్స్ ఎటాక్" ఇజ్రాయెల్,**

**గల్ఫ్ దేశాలపై క్షిపణులు**

**నెతన్యాహూ కార్యాలయాన్ని**

**ధ్వంసం చేసినట్టు వెల్లడి**

**న్యూఢిల్లీ:** అమెరికా నేతృత్వంలో ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ, ఇజ్రాయెల్ నేతృత్వంలో ఆపరేషన్ రోజుకు చేరుకుంది. ఇది ఇరాన్ పై భారీ వైమానిక దాడిగా మారిం ది. అధికార మార్పిడి, అణు/మిస్సైల్ ముప్పును తొలగించడమే దీని లక్ష్యం.

### ఇరాన్ యూఎస్-ఇజ్రాయెల్ దాడులు

2,000కుపైగా టార్గెట్లపై దాడులు (మిస్సైల్ సైట్లు, ఐఆర్ జీసీ బేస్లు, ఎయిర్ డిఫెన్స్, నావల్ ఫోర్సెస్, లీడర్షిప్ సెంటర్లు). టెహ్రాన్లో ఐఆర్జీసీ హెడ్క్వార్టర్స్ పూర్తిగా ధ్వంసమైంది. బీ-2 స్టెల్త్ బాంబర్లు, ఎఫ్-35లు, తొమహాక్ మిస్సైల్స్, యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ క్యారియర్ నుంచి దాడులు.

ఇజ్రాయెల్ ఇప్పుడు టెహ్రాన్ హార్ట్ పై దాడులు చేస్తోంది.

### ఇరాన్ ప్రతీకార దాడులు:

గల్ఫ్లో అమెరికా స్థావరాలు, కార్యాలయాలపై దాడి, దుబా య్, అబుదాబి, దోహా, మనామాలో పేలుళ్లు,

సౌదీ ఆరామ్కో రిఫైనరీపై దాడి.

ఇజ్రాయెల్ పై బిమిస్సైల్ / డ్రోన్ దాడులు (సైరన్లు మోగుతున్నాయి).

లెబనాన్లో హిజ్బుల్లాతో ఇజ్రాయెల్ ఫైటింగ్ మళ్లీ మొదలైంది

### కీలక నష్టాలు

ఇరాన్: 5550 పైగా మరణాలు (ఇరానియన్ రెడ్ క్రెసెంట్

ప్రకారం), సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సహా 48మందికి పైగా టాప్ లీడర్లు (ఐఆర్ జీసీ చీఫ్, ఇంటెలిజెన్స్ హెడ్స్) మరణించారు. ఖమేనీ ఫ్యూనరల్ జరుగుతోంది. 40 రోజుల మౌర్నింగ్.

అమెరికా: కువైట్లో ముగ్గురు సర్వీస్ మెంబర్లు మరణించారు. 5 గురు తీవ్రంగా గాయపడ్డారు. కువైట్లో అమెరికాకు చెందిన యుద్ధవిమానాలు నేలకూలాయి. సిబ్బంది సురక్షితంగా బైటపడ్డారు.

ఇజ్రాయెల్ /ఇతర ప్రాంతాలు: 11 మరణాలు, జనావాసాలపై దాడులు.

### రాజకీయ/వ్యూహాత్మక ఎత్తుగడలు

ట్రంప్: లక్ష్యం సాధించేంతవరకు దాడులు కొనసాగుతాయి. మరిన్ని యూఎస్ క్యాజువాల్టీస్ ఉండవచ్చని హెచ్చరిక. ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాలని ఇరాన్ ప్రజలకు పిలుపు.

ఇరాన్: చర్చలు జరిపేదిలేదు. రక్తానికి రక్తం ప్రతీకారం తీర్చుకుంటాం అని అధ్యక్షుడు హెచ్చరిక.

ఇజ్రాయెల్: హిజ్బుల్లాపై మరిన్ని రోజులు దాడులు చేస్తాం.

### ఇతర పరిణామాలు

గల్ఫ్ దేశాల్లో పేలుళ్లు, చమురు ధరలు పెరుగుతున్నాయి. యూఎస్ లోన్-పుల్స్, సైబర్ అటాక్ అలర్ట్, ఇరాన్ అంతర్గతంగా అస్థిరతః ఇంటర్నల్ సెక్యూరిటీ టార్గెట్ చేస్తున్నారు. ప్రజలు మేలు కోవా అని నెతన్యాహు/ట్రంప్ పిలుపు.

# నెతన్యాహుపై ఇరాన్ గురి!

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి?

## టెల్ అవీవ్, హైఫాలో మిలటరీ బేస్లపై దాడులు చేశామని ప్రకటన

## ఖండించిన ఇజ్రాయిల్ పీఎంఓ, ఎయిర్ ఫోర్స్

## తొలిసారి ఖైబర్ మిస్సైల్ ప్రయోగించామన్న ఐఆర్ సీ.

టెర్అవీవ్: ఇజ్రాయిల్ మీద ఇరాన్ ప్రతీకార దాడులు తీవ్రతరం చేసిం ది. టెన్అవీవ్లో ఉన్న ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ఆఫీసు, ఇజ్రాయిల్ ఎయిర్ ఫోర్స్ హెడ్ క్వార్ట ర్స్, హైపాలోని మిలటరీ బేస్లపై ఖైబర్ మిస్సైల్ను ప్రయోగించామని ఇరాన్ ఐఆర్డీసీ ప్రకటించింది. ఇవి జెరుసలేంలోని లక్ష్యాలతో పాటు టెన్అవీవ్లోని విధ్వంసం సృష్టించాయని ఐఆర్ సీ తెలిపింది. నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ మిస్సైల్ ప్రయోగం విజయవంతం అయిందని ఇరాన్ ప్రకటించింది. అయితే, బెంజిమన్ నెతన్యాహు నివాసంపై క్షిపణి దాడి వార్తలను ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) కొట్టిపారేసింది. అవన్నీ ఉత్తుత్తివే అని పీఎంవో తెలిపింది. జెరుసలేంను టార్గెట్ చేశామని, నెతన్యాహు ఆచూకీ లేనట్లు అరబ్ దేశాల్లో వార్తలు ప్రసారం అయ్యాయి. ఇరాన్కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ దీనిపై ఓ వీడియో విడుదల చేసింది. ఖైబర్ క్షిపణులతో దాడి చేశామని, నెతన్యహూ ఆఫీసుపై ఆ అటాక్ జరిగిందని, ఎయిర్ ఫోర్స్ చీఫ్ తోమర్ బ్రార్ ఇంటిపై కూడా దాడి జరిగిందని ఐఆర్జేసీ తెలిపింది. అయితే దీన్ని కూడా ఇజ్రాయిల్ ఖండించింది. జెరుసలేంలో ఎటువంటి క్షిపణులు పడినట్లు ఆనవాళ్లు లేవని ప్రభుత్వం ప్రకటించింది. టెవ్ అవీవ్లో అలర్ట్ సైరెన్లు మోగించామని, నెతన్యహూ ఆఫీసు ప్రస్తుతం పనిచేస్తున్నట్లు పీఎంవో తెలిపింది. ఇరాన్ ప్రయోగించిన ఖైబర్ మిస్సెల్సును ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు గుర్తించి నిర్వీర్యం చేశాయని ఇజ్రాయిల్ ఎయిర్ఫోర్స్ ప్రకటించింది.

# ఇజ్రాయిల్ ప్రధాని కార్యాలయంపై దాడి

## నెతన్యాహు కార్యాలయాన్ని ఢీకొన్న క్షిపణి

## ఇరాన్ సంచలన ప్రకటన

టెహ్రాన్,మార్చి2(ఆర్ఎన్ఎ): మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేసింది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయాన్ని తమ క్షిపణి విజయవంతగా ఢీకొట్టిందని ప్రకటించింది. దాడి జరిగినట్టు చెబుతున్న సమయంలో నెతన్యాహు తమ కార్యాలయంలో ఉన్నారా లేదా అనేది ఇంకా తెలియలేదు. 'క్రిమినల్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు, ఎయిర్ ఫోర్స్ కమాండర్ కార్యాలయాన్ని ఖైబర్ షెకాన్ బాలిస్టిక్ క్షిపణి విజయవంతంగా ఢీకొట్టింది' అని ఆర్ఆర్‌జీసీ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఇరాన్ ప్రకటనను ఇజ్రాయెల్ ఇంకా ధ్రువీకరించలేదు. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని మరణించడంతో మధ్యప్రాచ్యంలో ఒక్కసారిగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై విరుచుకుపడింది. ఇరాన్ ఆదివారం జరిపిన క్షిపణి దాడుల్లో జెరూసలేం సమీపంలోని బీట్ షెమేష్‌లో 10 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగుతాయని ఇరాన్ ప్రకటించింది. దీనిపై ఇజ్రాయెల్ అంతే వేగంగా స్పందించింది. ఇరాన్ ప్రతిదాడులకు దిగితే మునుపెన్నడూ ఎరుగని రీతిలో భయంకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది.

# ఇరాన్ను ఈజీగా ఓడిస్తాం

## ప్రపంచంలో శక్తివంతమైన మిలటరీ అమెరికానే

## నాలుగైదు వారాలు అని డెడ్లైన్ పెట్టుకోలేదు.

## వీలైనంత కాలం యుద్ధం చేస్తాం

వాషింగ్టన్: ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మిలటరీ అమెరికాదని అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీపై వైట్హౌస్ ఈస్ట రూమ్ లో మీడియాతో ట్రంప్ మాట్లాడా రు. ఇరాను ప్రభుత్వాన్ని మార్చుకునేం దుకు ఆఖరి అవకాశం ఇస్తున్నానని ట్రంప్ అన్నా రు. ఇరాన్ కవ్వింపు చర్యలపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో భారీ స్థాయి లో ఇరాన్పై విరుచుకుపడతామని హెచ్చరించారు. త్వరలో ఇరాన్కు పెద్ద సర్ప్రైజ్ ఇవ్వబోతున్నామని ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్పై మా అంచనాలు మాకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న ఇరాన్ చేతికి అణ్వాయుధం ం కూడదు. దీనిపై మాకున్న కచ్చితమైన లెక్కలతోనే యుద్ధం ప్రారంభించామని ట్రంప్ తెలిపారు. ఇరాన్ క్షిపణి సామర్థ్యాలను దారుణంగా దెబ్బ తీశామని అన్నారు. యుద్ధంలో అమెరికాకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ఉన్నారని ప్రకటించారు. ఇరాన్ తో దీర్ఘకాల యుద్ధం జరిగినా దానికి సిద్ధమేనని అన్నారు. ఇరాన్ వల్ల పశ్చిమా సియాకే ప్రమాదం ముంచుకుని వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ నాయకత్వం లొంగిపోయేందుకు సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో.. ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు చాలావరకు మరణించారని చెప్పారు. ఇరాన్లోని వందలాది లక్ష్యాలపై దాడులు దేశాం. ప్రపంచం కనీవినీ ఎరుగని రీతిలో విరుచుకుపడ్డాం. ఐఆర్ సీ స్థావరాలు, గగనతల రక్షణ వ్యవస్థలు, 9 నౌకలను ధ్వంసం చేశాం. ఖమేని మృతితో ఇరాన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ట్రంప్ పేర్కొన్నారు.

# ఇరాన్ దాడులతో బిక్కుబిక్కుమంటన్న దుబాయ్

## వరుస డ్రోన్ దాడులతో ప్రజల్లో భయాందోళనలు

**అబుదాబి,మార్చి1 :** పర్యాటకులు, ధనవంతులు, వ్యాపారాలకు స్వర్గధామంగా గుర్తింపు పొందిన దుబాయి నగరం ఇరాన్ ప్రతీకార దాడులతో వణికిపోయింది. శనివారం నుంచి క్షిపణులు, డ్రోన్లతో వరుస దాడులు చేస్తున్న ఇరాన్.. ఆదివారం కూడా దాడి చేసింది. ఈ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని దుబాయి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. నిత్యం ప్రశాంతంగా ఉండే నగరంలో భారీ పేలుళ్ల శబ్దాలు, మంటలు, ఆకాశంలోకి లేస్తున్న దట్టమైన పొగ.. స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. చాలామంది స్థానికులు, పర్యాటకులు దాడులకు సంబంధించిన వీడియోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయంగా ఉందని చెప్పారు. ముందుజాగ్రత్తగా ప్రజలను ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఇరాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్లన్నింటినీ కూల్చివేశామని ప్రకటించింది.

అయితే, జెబెల్ అలీ పోర్టు సమీపంలో ఇరాన్ ప్రయోగించిన ఓ డ్రోన్ పడి భారీగా మంటలు చెలరేగాయి. దుబాయి గగన రక్షణ వ్యవస్థ కూల్చివేసిన ఇరాన్ డ్రోన్ శకలాలు పడటంతో పామ్ హోటల్‌లో స్వల్పంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయని, వారు ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇరాన్ దాడితో దుబాయిలోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన భవనాలుగా గుర్తింపు పొందిన బుర్జ్ ఖలీఫా, బుర్జ్ అల్ అరబ్‌లకు ముప్పు ఏర్పడింది. శనివారం రాత్రి ఇరాన్ డ్రోన్ శకలాలు బుర్జ్ అల్ అరబ్ భవనాన్ని తాకటంతో అది స్వల్పంగా దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్తగా ఈ రెండు భవనాలను అధికారులు ఖాళీ చేయించారు. ఆదివారం తెల్లవారుజామున మూడు భారీ పేలుళ్లు వినిపించాయని స్థానికులు చెప్పారు. కృత్రిమంగా సృష్టించిన విలాసవంతమైన పామ్ జుమైరా దీవిలో కూడా డ్రోన్ పడటంతో మంటలు చెలరేగాయి. కాగా, నగరంలో పరిస్థితి అంతా మామూలుగానే ఉందని దుబాయి మీడియా కార్యాలయం ప్రకటించింది. అత్యవసర వైద్యసేవల కోసం దుబాయిలో 1,200 పడకల రషీద్ ప్రభుత్వాసుపత్రిని సిద్ధం చేసినట్లు అక్కడ సేవలందిస్తున్న ఓ భారతీయ వైద్యుడు చెప్పారు. 400మంది నర్సింగ్ సిబ్బంది, 200 మందికిపైగా వైద్యులను ఉంచినట్లు తెలిపారు. నగరంలో వందలకొద్దీ అంబులెన్సులను సిద్ధంగా ఉంచారని అన్నారు. దుబాయిలో పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ఆదివారం మధ్యాహ్నానికి పేలుళ్లు పెరిగాయి. అయినా పరిస్థితి అదుపులోనే ఉంది.

# హోలీ ఆనందాల హోలీ



## హోలీ రంగుల్లో మాయమవుతున్న జాజిరి స్వరం
## డీజే శబ్దాల మధ్య పల్లె సంస్కృతికి మౌన హెచ్చరిక



వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ పండుగ దేశవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. శీతాకాలానికి వీడ్కోలు పలుకుతూ ప్రకృతి పునర్జన్మను ఆహ్వానించే ఈ ఉత్సవం, పౌరాణికంగా భక్త ప్రహ్లాదుని కథతో అనుబంధమై ఉంది. హిరణ్యకశిపుని అహంకారం, హోలిక దహనం, భక్తి విజయం --- ఈ మూడు కలిసి చెడుపై మంచి గెలిచిన సంకేతంగా హోలీని నిలబెట్టాయి. అందుకే హోలీ ముందు రోజు "హోలికా దహనం" నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

తెలంగాణలో ఈ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక వాతావరణం ఉండేది. హోలీకి పదిహేను రోజుల ముందే గ్రామాల్లో సంబరాల ప్రారంభం అయ్యేది. చిన్న పిల్లలు గుంపులుగా చేరి హోలీ పాటలు పాడుతూ వీధుల్లో సందడి చేసేవారు. కోలాటాలు ఆడుతూ, పల్లె గీతాలు ఆలపిస్తూ ప్రతి ఇంటి ముందు నిలబడి పండుగ రాకను గుర్తుచేసేవారు. ఆ స్వరాలు గ్రామానికి పండుగ సమీపిస్తున్న సంకేతంగా ఉండేవి.

ఆ పాటలు కేవలం వినోదం కాదు --- పండుగ విశిష్టతను పెంచే ఆహ్వానం. పెద్దలు ఆశీర్వదించేవారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొనేవారు. గ్రామం మొత్తం పండుగ మూడ్‌లోకి వెళ్లేది. ఇప్పుడు ఆ దృశ్యాలు అరుదవుతున్నాయి. ఇక్కడ హోలీని సంప్రదాయంగా "కాముని పండుగ"గా పిలుస్తారు. కాముని కట్ట కాల్చిన తర్వాత గ్రామాల్లో జాజిరి పాటలు, వలయ నృత్యాలు ప్రారంభమవుతాయి. పంట కోతల అనంతరం వచ్చే విశ్రాంతి కాలంలో మహిళలు రచ్చబండ చుట్టూ చేరి "జాజిరి... జాజిరి..." అంటూ ఆలపించే పాటలు పల్లె జీవనానికి ఊపిరిలా ఉండేవి. హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు. అది సామూహిక సంబరం. అది గ్రామీణ మహిళల స్వరం. ఒకరు పల్లవి మొదలుపెడితే మిగతావారు కొరస్‌గా పాడటం, చేతులు కలుపుకుని వలయంగా తిరగడం --- ఇవి కేవలం వినోదం కాదు; సమాజాన్ని ఒక వలయంగా కట్టే బంధం. అయితే కాలం మారుతోంది. పల్లెల్లో డీజే శబ్దాలు పెరుగుతున్నాయి. సహజ రంగుల స్థానంలో రసాయన రంగులు ప్రవేశిస్తున్నాయి. మోదుగ పూలు, పసుపు, కుంకుమల స్థానంలో ఆరోగ్యానికి హానికరమైన రంగులు విస్తరిస్తున్నాయి. పండుగ క్షణిక వినోదంగా మారుతోంది. ఫోటోలు, వీడియోలు, శబ్దం --- ఇవే గుర్తులుగా మిగులుతున్నాయి.

### ఇది మార్పు మాత్రమేనా? లేక మూలాలను కోల్పోతున్న సంకేతమా?

పండుగల రూపం మారడం సహజం. కానీ పండుగల ఆత్మ మాయమవ్వడం సహజం కాదు. జాజిరి వంటి జానపద సంప్రదాయాలు కేవలం వినోదం కాదు --- అవి గ్రామీణ సంస్కృతికి జీవచిహ్నాలు. అవి మాయమైతే పండుగ రూపం మాత్రమే మిగులుతుంది; ఆత్మ కనుమరుగవుతుంది. గ్రామ సభలు, పాఠశాలలు, స్థానిక సంస్థలు ముందుకు రావాలి. జాజిరి పోటీలు నిర్వహించాలి. పిల్లలకు జానపద గీతాలు నేర్పాలి. సహజ రంగుల వినియోగాన్ని ప్రోత్సహించాలి. పండుగను సంస్కృతితో కలిపి నిలబెట్టే ప్రయత్నాలు అవసరం.



యాంసాని శివ కుమార్
ఎడిటర్/జనతా న్యూస్

### ఈ హోలీ సందర్భంగా ప్రతి గ్రామంలో ఒక ఆత్మపరిశీలన అవసరం

happy holi

మనము రంగులు చల్లుతున్నామా?
లేక మన మూలాలను చెరిపేస్తున్నామా?
డీజే శబ్దాలు కొంతసేపటికి ఆగిపోతాయి.
రంగులు రెండు రోజుల్లో కడిగిపోతాయి.
కానీ సంస్కృతి మాయమైతే తిరిగి తెచ్చుకోవడం కష్టం.
జాజిరి స్వరం వినిపిస్తేనే హోలీకి ఆత్మ ఉంటుంది. లేకపోతే అది కేవలం శబ్దాల పండుగగానే మిగులుతుంది.
ఈ హోలీ --- రంగుల సంబరమే కాదు, సంస్కృతి పరిరక్షణకు సంకల్పదినం కావాలి.
లేకపోతే రేపటి తరాలు "జాజిరి" అనే పదాన్ని పుస్తకాలలో మాత్రమే చదివే రోజులు దూరంలో లేవు.

# పరుగుల ప్రపంచంలో సంస్కృతి పునరుద్ధరణ అవసరం

యాంసాని శివకుమార్ ఎడిటర్, జనతా డైలీ

నేటి పరుగుల ప్రపంచంలో మనం గ్రామాలను, దేశ సరిహద్దులను దాటి ప్రపంచ పౌరులమవుతున్నాం. కానీ ఈ ప్రయాణంలో మన సంస్కృతి, సాంప్రదాయాలకు మాత్రం క్రమంగా దూరమవుతున్నాం అన్న ఆందోళన పెరుగుతోంది.

మార్గనిర్దేశం చేసే పెద్దలు లేకపోవడం వల్ల పండుగలు నామమాత్రంగా మారుతున్నాయి. ఏ పండుగను ఎలా జరుపుకోవాలి? ఏ నియమాలు పాటించాలి? అనే స్పష్టత తగ్గుతోంది. ఇక్కడ ఒక విషయం స్పష్టంగా చెప్పాలి - మనకు విశ్లేషణలు అవసరం లేదు, వాదనలు అవసరం లేదు. మన పెద్దలు ఇచ్చింది తత్వచర్చలు కాదు, ఆచరణీయ నియమాలు.

ఆ నియమాలను క్రమబద్ధంగా పాటిస్తే, మనకు తెలియకుండానే ప్రకృతికి దగ్గరవుతాం. జీవనశైలి సంతులనం పొందుతుంది.

అందుకే ప్రతి పండుగ రోజు - విశిష్టతలకన్నా, చర్చలకన్నా పాటించాల్సిన నియమాలకే ప్రాధాన్యం ఇవ్వాలి.

ఈ భావంతోనే జనతా డైలీ ప్రతి పండుగ సందర్భంగా ఆ రోజు తప్పనిసరిగా పాటించాల్సిన నియమాలను మాత్రమే పాఠకులకు అందించనుంది. సంస్కృతిని కాపాడుకోవడం అంటే దాని గురించి మాట్లాడటం కాదు --- దాన్ని నిశ్శబ్దంగా ఆచరించడం.

ఆచరించండి... అనుభవం స్వయంగా మాట్లాడుతుంది.

### చంద్రగ్రహణం ...పాటించే కనీస నియమాలు...

- శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ, మంగళవారం తేదీ 03-03-2026 రోజున చంద్రగ్రహణం సంభవించనుంది.
- గ్రహణ పట్టు సమయం మధ్యాహ్నం 3 గంటల 20 నిమిషాల నుండి సాయంత్రం 6 గంటల 47 నిమిషాల వరకు ఉంటుంది.
- అందువల్ల గ్రహణ సమయానికి ముందుగా -ఉదయం 10 గంటల లోపే భోజనాదులు ముగించుకోవాలి.
- గ్రహణం వీడిన అనంతరం సాయంత్రం 6 గంటల 55 నిమిషాలకు స్నానాదికాలు ఆచరించి, ఇల్లును శుభ్రపరచి, అనంతరం భోజనాదులు నిర్వహించుకోవచ్చు.
- గ్రహణ సమయములో భోజనం, మైథునం, ఇతర శారీరక కార్యక్రమాలు నిషిద్ధంగా భావించబడ్డాయి.
- గ్రహణంకు ముందు ఇంట్లో ఉన్న పదార్థాలపై దర్భ లేదా గరిక ఉంచడం, గ్రహణానంతరం మిగిలిన పదార్థాలను త్యజించడం, ఇల్లును శుభ్రం చేసుకోవడం వంటి ఆచారాలు పాటించాలి.



రమేష్ శర్మ. వాసాలమర్రి.
తీగలగుట్ట పల్లె. కరీంనగర్. 7337079880

# యాదగిరిగుట్ట గుడి మూసివేత



### ఉ. 7 గంటల నుండి బుధవారం ఉ. 3 గంటల వరకు గుడి బంద్

యాదగిరిగుట్ట : సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నారసింహుడి గర్భగుడి తలుపులు మూసుకోనున్నాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుండి బుధవారం ఉదయం 3 గంటల వరకు నర్సన్న గుడిని ఆలయ అధికారులు మూసివేయనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3:20 గంటల నుండి సాయంత్రం 6:47 గంటల వరకు చంద్రగ్రహణం ఉండనున్న కారణంగా.. ఉదయం 3 గంటలకే ఆలయాన్ని తెరిచి స్వామివారికి సుప్రభాతం, తిరువారాధన, బాలభోగం, ఆరగింపు, నిజాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 5:45 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు మాత్రమే భక్తుల దర్శనాలు అనుమతించి గుడి తలుపులు మూయనున్నారు. మంగళవారం ఉదయం 7 గంటలకు గర్భగుడి ద్వారాలు మూసివేసి 4న ఉదయం 3 గంటలకు తిరిగి గుడిని తెరవనున్నారు. 4న ఉదయం 3 గంటల నుండి ఉదయం 5:45 గంటల వరకు గ్రహణ దోష పరిహారార్థం ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ పూజలు చేపట్టనున్నారు. అనంతరం స్వామివారికి సుప్రభాత సేవ, తిరువారాధన,

బాలభోగం, ఆరగింపు, నిజాభిషేకం, సుదర్శన నారసింహ హోమం, సహస్రనామార్చన నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 8:45 గంటల నుండి దర్శనాలు పునరుద్ధరించి స్వామివారి దర్శనాలు పునఃప్రారంభించనున్నారు.

### తిరుమలతో పాటు టిటిడి ఆలయాల మూత

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తారు. తిరిగి బుధవారం వేకువ జామున సంప్రోక్షణ అనంతరం తెరుస్తారు. అలాగే

ఉదయం తిరుపతి, పరిసర ప్రాంతాల్లోని టిటిడి స్థానికాలయాలను మార్చి 3వ తేది మూసివేస్తారు. తిరిగి మార్చి 3వ తేది రాత్రి ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. మార్చి 3వ తేది మంగళవారం మధ్యాహ్నం 3.20 నుండి సాయంత్రం 6.47 గంటల వరకు చందగ్రహణం ఉంటుంది. గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం, శ్రీ శ్రీనివాస ఆలయాలను మంగళవారం ఉదయం 9 గంటలకు మూసివేస్తారు. రాత్రి 7.30 గంటలకు తలుపులు తెరుస్తారు. శుద్ధి, పుణ్యాహవచనం ఇతర కైంకర్యాల అనంతరం సర్వదర్శనానికి అనుమతిస్తారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసివేస్తారు.

# మహిళా పోరాట స్ఫూర్తిని చాటాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

హుస్నాబాద్,జనత న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా సభ్యులకు సోమవారం జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం అంటే కేవలం వేడుక కాదని, అది మహిళా పోరాట స్ఫూర్తికి, త్యాగాలకు నిదర్శనమని పేర్కొన్నారు. అనాగరిక సమాజాన్ని నాగరిక పథంలో నడిపించడంలో మహిళల పాత్ర అనన్యసామాన్యమని కొనియాడారు. నేటి యువత మహిళా యోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని సమాజాన్ని ముందుకు నడిపించాలనే ఉద్దేశంతోనే ఈ ఆత్మపరిశీలన వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల్లో చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో సుమారు 63 మంది మెప్మా సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఏడీఎం సంతోషి, పలువురు కౌన్సిలర్లు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కల్లుగీత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



చిగురుమామిడి,జనత న్యూస్: వెనుకబడిన కులాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తెలిపారు. మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి శాశ్వత అంగవైకల్యం పొందిన కల్లు గీత కార్మికుడు బూరుగు సంజీవ్ గౌడ్‌కు ఎక్సైజ్ శాఖ నుంచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైందని చెప్పారు.గీత కార్మికులు, మత్స్యకారులు వృత్తి నిర్వహణలో ప్రమాదవశాత్తు అంగవైకల్యం పొందినా, మరణించినా నష్టపరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.వెనుకబడిన కులాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.గీత కార్మికులకు రూ.40 వేల విలువైన భద్రతా మోకులు అందజేసినట్లు, ఎక్స్‌గ్రేషియా బకాయిలుగా రూ.3.02 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం నేత, గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, గీత కార్మిక సంఘ నాయకులు బండారుపెల్లి రాజు గౌడ్, కక్కెర్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, దూలమిట్ట నర్సింహా రెడ్డి, ముద్రవేణి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



కరీంనగర్, మార్చి 02: ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి చిత్రా మిశ్రాను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పూలమొక్క అందజేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అల్ఫోర్స్ విద్యాసంస్థలు చేయూతనిస్తాయని తెలిపారు. అవసరమైతే ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలకు కూడా సహకరిస్తామని చెప్పారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాల విజయానికి విద్యాసంస్థలు సహకరించేందుకు ముందుంటాయని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ చిత్రా మిశ్రా అనుభవం జిల్లా అభివృద్ధికి ఉపయోగపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ముందస్తు హోలీ సంబరాలు




కరీంనగర్, మార్చి 02: అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ముందస్తుగా హోలీ పండుగను ఆనందంగా నిర్వహించారు. కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, కరీంనగర్ లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్, అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణాల్లో ఈ వేడుకలు జరిగాయి. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యతకు ప్రతీక అని తెలిపారు. కులమత భేదాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ ఇదని అన్నారు. ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకునే హోలీ చెడుపై మంచి గెలిచిన రోజు అని వివరించారు. రంగులు చల్లుకుంటూ సంతోషంగా గడపడం ఈ పండుగ ప్రత్యేకత అని చెప్పారు. విద్యార్థులు హోలీకి సంబంధించిన పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగులతో అలంకరించి పండుగ వాతావరణం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ తరగతులు



జనత న్యూస్ బెజ్జంకి : ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా , మండలంలోని 11 గ్రామాల పంచాయతీ వార్డు సభ్యులకు సోమవారం మొదటి విడత శిక్షణా తరగతులను నిర్వహించినట్లు మొత్తం 102 సభ్యులకి గాను, 81 మంది హాజరైనట్లు, 21 మంది గైరాజరైనట్లు మండల పంచాయతీ అధికారి పి. మంజుల పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమం మార్చి 13 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ లో ఘనంగా వార్షికోత్సవం




కరీంనగర్, మార్చి 02: వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్స్ లో "అనంతార" పేరుతో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సరస్వతి దేవికి పూజలు చేసి దీపం వెలిగించారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై శ్రద్ధ వహించాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు



పెద్దపల్లి, మార్చి 02: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 89వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద, సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణా రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన నాయకుడని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, కూర మల్లారెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక సతీష్, భూషణవ్ సురేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుగ్గిళ్లలో విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు




జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల తో రానున్న వేసవికాలంలో విద్యుత్ సమస్యలను అధిగమించడానికి సోమవారం గ్రామ విద్యుత్ సిబ్బంది, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా గ్రామంలోని ఎర్తింగ్ పాయింట్ల వద్ద మరియు గ్రామంలోని సబ్‌స్టేషన్ ఎర్తింగ్ పాయింట్లలో గ్రామపంచాయతీ ట్యాంకర్ తో నీళ్లను నింపినట్లు, జూనియర్ లైన్మెన్ మేడిపల్లి నరేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి టి ఆర్ ల వద్ద గాని, గ్రామంలో గాని ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌స్టేషన్ ఆపరేటర్ ఆంజనేయులు పంచాయితీ కారోబార్ అశోక్, పంచాయతీ కార్మికులు శ్రీను, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకంతో మరింత బాధ్యత పెంచారు

### ఆర్యవైశ్య అభ్యుదయ అధ్యక్షులు యాంసాని అశోక్.



జనత న్యూస్ బెజ్జంకి : కరీంనగర్ పట్టణానికి చెందిన మారుతి నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడిగా రెండవసారి యాంసాని అశోక్ ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అశోక్ స్వస్థలం బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామం ప్రతి సంవత్సరం దాచారం గ్రామంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో కుటుంబ సభ్యులతో హాజరై, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మారుతి నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సభ్యులు ఎంతో నమ్మకంతో రెండవసారి అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యుడికి పేరుపేరునా నా హృదయపూర్వక వందనాలు అని తెలిపారు. సంఘ ఐక్యత కోసం ప్రతి సభ్యుడిని సమన్వయం చేసుకుంటూ, సభ్యుల సహకారంతో ఆర్యవైశ్యుల హక్కుల సాధనకు, సామాజిక, మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



కరీంనగర్, మార్చి 02, 2026: రంగుల పండుగ హోలీ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సౌహార్దానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రజలు శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పలు ఆదేశాలు జారీ చేశారు. చర్మం, కళ్లకు హాని చేసే రసాయనిక రంగులు ఉపయోగించకుండా సహజ రంగులు మాత్రమే వాడాలని సూచించారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులు చల్లడం నేరమని స్పష్టం చేశారు. మహిళలు, వృద్ధులు, పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. ట్రిపుల్ రైడింగ్, అధిక వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హోలీ పేరుతో వేధింపులు, అశ్లీల ప్రవర్తన సహించబోమని హెచ్చరించారు. అనుమతి లేకుండా డీజే శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, శబ్ద పరిమితులను పాటించాలని సూచించారు. సోషల్ మీడియాలో పుకార్లు, మత విద్వేష పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. హోలీ కార్యక్రమాలు నిర్వహించే వారు ముందుగా సమీప పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతో సురక్షితమైన హోలీ జరుపుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**శ్రీపాదరావు గారి సేవలు చిరస్మరణీయం: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



కరీంనగర్, మార్చి 02, 2026: స్థానిక పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన కాలంలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన నిబద్ధత, నిజాయితీ, నిరాడంబరత నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలు రాష్ట్ర అభివృద్ధిలో విశేష పాత్ర పోషించాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారి సోహం సునీల్, అదనపు ఉప పోలీస్ కమిషనర్ వెంకటరమణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి



కరీంనగర్, మార్చి 02: కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్యాలయ ఆవరణలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరపాలక సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, శ్రీపాదరావు ప్రజాసేవలో చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు వేణు మాధవ్, ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### శాఖల వారీగా సమీక్షిస్తా: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, మార్చి 02: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులు స్వీకరించారు. అందిన వినతిపత్రాలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి తన స్థాయిలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 345 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కరీంనగర్, మార్చి 02: జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరా వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ



కరీంనగర్, మార్చి 02: బేటి బచావో బేటి పడావో పథకం లో భాగంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు రూపొందించిన అవగాహన ప్రదర్శన బోర్డులను కూడా విడుదల చేశారు. మహిళలు, బాలికల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, సఖి కేంద్రం నిర్వాహకురాలు లక్ష్మి, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శ్రీలత పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

**సత్వర పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ హైమావతి ఆదేశం**

సిద్దిపేట, మార్చి 02, 2026: ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తున్నారని, అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గురుకులాలు, హాస్టళ్లలో భోజనం, వసతి తదితర సదుపాయాల పర్యవేక్షణ కోసం జిల్లా మరియు మండల స్థాయిలో అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## క్రీడాకారుల ప్రతిభకు వేదికగా సంసద్ ఖేల్ మహోత్సవం

**క్రీడలను ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: డిప్యూటీ మేయర్ సునీల్ రావు**



కరీంనగర్, మార్చి 02: క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం మంచి వేదికగా నిలుస్తోందని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు అన్నారు. క్రీడలు మరియు క్రీడాకారుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం లో భాగంగా సోమవారం కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. క్రీడా మహోత్సవ కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, అసెంబ్లీ కమిటీ సభ్యులు తణుకు సాయి కృష్ణ, కడార్ల విమల్, జాడి బాల్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, నక్క ప్రమోద్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భూపతి రవీందర్, సొగాని కొమురయ్య, చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి, సోమిడి వేణు, ఏపీపీ చంద్ర, మాసం గణేష్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, పొన్నం లక్ష్మీ మొండయ్య, కొంపెల్లి శ్వేతా రమన్, గొట్టేముక్కల ఉమారాణి వెంకటరమణ, గుగ్గిళ్లపు మంజుల రమేష్, కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ వరాల జ్యోతి పాల్గొన్నారు. అసెంబ్లీ కార్యకర్తలు కటకం లోకేష్, గుంజేటి శివకుమార్, రమణారెడ్డి, పురం హరి, అడిచర్ల రాజు, సునీత, తేజస్వి, అశ్విని, వినీత్, రమేష్, సూర, సాయినాథ్, శ్రవణ్, నవీన్, శ్రీరాములు, అఖిల్, అక్షయ్, చిట్టిబాబు, పైడ రవి, నాంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుల కోసం వన్ ఆస్పత్రి వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించగా, యుపిఎస్ కట్టరాంపూర్ ఆధ్వర్యంలో వైద్య సదుపాయాలు కల్పించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# “ఇప్పటిదాకా ఒక లెక్క... ఇకపై మరో లెక్క”

## టౌన్ ప్లానింగ్‌లో అవినీతికి చెక్... అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కఠిన హెచ్చరిక



కరీంనగర్, మార్చి 02: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మార్పుకు శ్రీకారం చుడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కఠిన దిశానిర్దేశం చేశారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధి కారులతో ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశా రు. “ఇప్పటిదాకా ఒక లెక్క... ఇకపై మరో లెక్క. ఇళ్ల నిర్మాణాలకు డబ్బులు అడగొద్దు. దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టొద్దు. బ్రోకర్లు, ఏజెన్సీల ద్వారా లంచాలు తీసుకుంటే ఇబ్బందులు తప్పవు” అని ఆయన స్పష్టం చేశారు.

### అవినీతి సహించం

టౌన్ ప్లానింగ్ అంటేనే అవినీతి అనే భావన ప్రజల్లో ఏర్పడిందని, ఆ ముద్రను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. “నిజాయితీగా పనిచేసే అధికారులపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. మీరు నిబంధనల ప్రకారం పనిచేస్తే కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. కానీ తప్పు చేస్తే భగవంతుడు కూడా కాపాడలేడు” అని హెచ్చరించారు. అధికార పార్టీతో అంటకాగి అవినీతి చేస్తే తగిన చర్యలు తప్పవని, అలాంటి వారు బదిలీపై వెళ్లొచ్చని సూచించారు.

### హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి

ఇంటి నిర్మాణ అనుమతుల కోసం వచ్చే ప్రజలను తిరగబెట్టకుండా, నిబంధనలు వివరించి సులువుగా అనుమతులు ఇచ్చే విధంగా ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నెల రోజుల్లో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు.

### అక్రమ నిర్మాణాలపై కొరడా

అనుమతి లేకుండా జరుగుతున్న నిర్మాణాలను వెంటనే గుర్తించి నోటీసులు ఇవ్వాలని, అవసరమైతే కూల్చివేత చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ భూములను కాపాడాలని స్పష్టం చేశారు.

### అవగాహన సదస్సు నిర్వహించాలి

టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాలపై కార్పొరేటర్లకు అవగాహన కల్పించేందుకు మూడు రోజుల్లో సదస్సు నిర్వహించాలని ఆదేశించారు.

### కరీంనగర్‌కు ఐకానిక్ ప్రాజెక్టులు

కరీంనగర్ నగరాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని, ప్రత్యేక ప్రాజెక్టుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నిధుల కోసం కేంద్ర స్థాయిలో కృషి చేస్తానన్నారు. త్వరలో అటల్ క్యాంటీన్‌ల ఏర్పాటు ద్వారా పేదలకు తక్కువ ధరకు భోజనం అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం మారిందని, ఇప్పుడు పాలనలోనూ మార్పు కనిపించాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేస్తేనే ప్రజల విశ్వాసం గెలుచుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కంకణాల మౌనిక రాజుకు సన్మానం



మంథని, మార్చి 02: పెద్దపల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కంకణాల మౌనిక రాజును ఘనంగా సన్మానించారు. ఇటీవల రామగుండం కార్పొరేషన్ 4వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నల్మాస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం మంథనిలో జరిగిన కార్యక్రమంలో మౌనిక రాజును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పెద్దపల్లి, రామగుండం, మంథని వైశ్య సంఘం నాయకులు, ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విజయ్ దంపతులకు కలెక్టర్ అభినందన

### జ్ఞాపిక బహుకరణ

**నాగర్ కర్నూలు,మార్చి2 :** సినీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందాన నూతన దంపతులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దంపతులు కలిసి అభినందించారు. బల్మూరు మండలం తుమ్మన్ పెట్ గ్రామంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో నూతన దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. తమ అభిమాన నటులు సొంత ఊరిలో ఇంత సాదాసీదాగా, సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకోవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులన్నీ జనంతో కళకళలాడాయి. స్టార్ కపుల్ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. వారి నివాసం వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. ముందస్తు పాసులు ఉన్న వారినే లోపలికి అనుమతిస్తున్నారు. అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ నేతృత్వంలో సీఐ నాగరాజు, బల్మూరు ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

# కరీంనగర్‌ను మర్చిపోలేను

### ఆత్మీయ వీడ్కోలు సభలో పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి భావోద్వేగ ప్రసంగం




కరీంనగర్, మార్చి 02: కరీంనగర్ జిల్లా కలెక్టర్గా సేవలందించే గొప్ప అవకాశాన్ని ఈ జిల్లా తనకు కల్పించిందని, కన్న ఊరు లాగే కరీంనగర్ ప్రజలు అక్కున చేర్చుకున్నారని పూర్వ కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రాత్రి కరీంనగర్ జింకల పార్కులో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో పమేలా సత్పతికి ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. అన్ని విభాగాల జిల్లా అధికారులు, ఉద్యోగులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పమేలా సత్పతి భావోద్వేగంతో మాట్లాడుతూ, రెండు సంవత్సరాలు నాలుగు నెలలపాటు కలెక్టర్గా పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభవమని తెలిపారు. జిల్లా అధికారులు, కిందిస్థాయి సిబ్బంది సహకారంతో సమగ్ర అభివృద్ధి కోసం శక్తియుక్తుల మేరకు కృషి చేశామని చెప్పారు. అందరి సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. కన్న ఊరు కోరాపుట్ తర్వాత తనకు కరీంనగర్ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని, ఈ జిల్లా తనకు ఎంతో నేర్పిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు కన్న తల్లి లాగా అక్కున చేర్చుకున్నారని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సహా అన్ని విభాగాల అధికారులు అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు పూర్తి సహకారం అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, అన్ని విభాగాల జిల్లా అధికారులు, టీఎన్జీవో, టీజీవో సంఘాల ప్రతినిధులు, ఎంపీడీవోలు, తహసీల్దారులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యుల భేటీ




అనంతగిరి (వికారాబాద్), మార్చి 02: సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా వికారాబాద్‌లో గత పది రోజులుగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణ శిబిరాలకు ముగింపు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత, జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హాజరయ్యారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విధానం, ప్రణాళికాబద్ధ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై జిల్లా అధ్యక్షులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో జిల్లా నేతల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ కలిసి ఫోటో దిగారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుమార్తె, కుమారుడితో ముచ్చటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి



కరీంనగర్, మార్చి 02: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా స్మరించారు.

# సమ్మెలోకి విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు

### కొత్త నిబంధనలతో పని ఒత్తిడి పెరిగిందని ఆవేదన




సంగారెడ్డి, మార్చి 02: రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మీటర్ రీడింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె బాట పట్టారు. సుమారు 1600 మంది కార్మికులు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి నెల రెండవ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు విద్యుత్ బిల్లులు అందజేస్తున్నామని సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్ల బ్రహ్మం తెలిపారు. సోమవారం సమ్మెలో భాగంగా సదాశివపేట్ సబ్ డివిజన్‌కు చెందిన విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, గతంలో ప్రతి నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మీటర్ రీడింగ్‌కు అవకాశం ఉండేదని, అయితే ప్రస్తుతం కొత్త నిబంధనల ప్రకారం ప్రతి నెల 1వ తేదీ నుంచి 6వ తేదీ లోపు రీడింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దీంతో పని ఒత్తిడి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం 30 రోజుల పూర్తి పనిదినాలు కల్పించాలని, విద్యుత్ సబ్ స్టేషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై సంబంధిత అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దోబమకొండ సునీల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వడ్ల బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి గడ్డం చిరంజీవి సంయుక్త ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగుతుందని కార్మికులు స్పష్టం చేశారు.

# ఎసిబికి చిక్కిన జూనియర్ అసిస్టెంట్

**మేడ్చల్,మార్చి2 :** మేడ్చల్ జిల్లా కుతుబుల్లాపూర్ తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గణెళిష్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడికి జూనియర్ అసిస్టెంట్ రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో మొదటి విడతగా రూ. 5 వేలు తీసుకోగా చివరి విడతగా సోమవార రూ. 15 వేలు లంచం తీసుకుంటూ సిటీ రేంజ్ వన్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com